క్లుప్తంగా

ఘనంగా పద్దాల వెంకమ్మ జాతర



పెనుగొండలో పద్దాల వెంకమ్మ జాతర మహోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: పెనుగొండ కళాశాల వద్ద శాంతి నగర్‌లో పద్దాల వెంకమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం కనుల పండువగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పూజలు, దండకం సమర్పణలు అనంతరం గరగ నృత్యాలు అలరించాయి. అనంతరం గ్రామోత్సవం భారీగా నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన వారు అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు తనయుడు చెరుకువాడ వెంకట నరసింహరాజు, పెను మత్స విశ్వనాథరాజు, ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, పంచాయతీ సభ్యులు పూతినీడి శ్రీను, పిల్లి చాముండేశ్వరరావు, తమనంపూడి శ్రీనివాస రెడ్డి, సబ్బిళ్ల దొరారెడ్డి, మిరియాల శ్రీకాంత్, గంటా సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఎస్‌వీకేపీ విద్యార్థులకు అభినందనలు



పెనుగొండ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులను అభినందిస్తున్న ఉప కులపతి పద్మరాజు

పెనుగొండ: యువతరం అంతా భారత దేశ సమైక్యతను ప్రపంచ దేశాల్లో చాటి చెప్పడానికే జాతీయ సమైక్యత శిబిరాలు దేశవ్యాప్తంగా అమలు చేస్తున్నామని, వీటిలో ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయమని నన్నయ్య విశ్వవిద్యాలయం ఉప కులపతి కే పద్మరాజు అన్నారు. ఒడిషాలోని ఫకీర్ మోహన్ యూనివర్సిటీ నిర్వహించిన సమైక్యతా శిబిరంలో పాల్గొన్న పెనుగొండ ఎస్‌వీకేపీ విద్యార్థులను ఆదివారం రాజమండ్రిలో జరిగిన సమావేశంలో అభినందించారని ప్రిన్సిపాల్ డాక్టర్ వైవీవీ అప్పారావు వివరించారు. శిబిరంలో కళాశాల విద్యార్థి కె.ప్రశాంత్ కుమార్ సేవలను అభినందించారని పేర్కొన్నారు. కళాశాల పాలకవర్గ అధ్యక్షుడు పితాని సూర్యనారాయణ, సెక్రటరీ కరస్పాండెంట్ డాక్టర్ కె.రామచంద్రరాజు, కోశాధికారి ఉద్దగిరి తదితరులు కూడా విద్యార్థులను అభినందించారు.

సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం



రాయలంలో ప్రజలకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

భీమవరం అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తిరుమాని ఏడుకొండలు, పార్టీ సీనియర్ నాయకుడు గ్రంధి బాలాజీ అన్నారు. భీమవరం మండలంలోని రాయలం గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి గత 58 నెలల్లో సీఎం జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి వివరిస్తూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్‌ను, నరసాపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి గూడూరి ఉమాబాలకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ఉభయ గోదావరి జిల్లాల సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు, నాగన్న, శ్రీను, తాతాజీ, అడబాల అర్జునరావు, కండిబోయిన గిరిధర్, వాసు, చెల్లబోయిన సత్యనారాయణ, కోట వెంకటరాజు, బుద్ధరాజు శేఖర్ రాజు, సానబోయిన సత్యనారాయణ, కేతా సాయి, చినిమిల్లి బాబి, చాబత్తుల ఎలీషా రాజు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీరామనవమి ఉత్సవాలు



వెలంపేటలో కోదండ రామాలయం వద్ద ఆకట్టుకుంటున్న విద్యుత్ కాంతులు

ఆకివీడు: మండలంలో శ్రీరామనవమి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. స్థానిక వెలంపేటలోని రామాలయం వద్ద నిత్యం విశేష పూజలు నిర్వహిస్తున్నారు. దీనికితోడు ప్రతిరోజు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలంకరణ విశేషంగా ఆకట్టుకుంటోంది. కూరగాయల మార్కెట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపం వద్ద, మాదివాడ, చెరుకుమిల్లిలోని రామాలయంల వద్ద రాములోరికి ప్రత్యేక పూజలు చేస్తున్నారు.

సచివాలయాలు ప్రజాసేవకు నిలయాలు

- అభివృద్ధి పథంలో గ్రామాలు
- వైఎస్సార్ సీపీ పాలనలో పంచాయతీలకు సమకూరిన స్థిరాస్తి

ఒకప్పుడు గ్రామాల్లో పంచాయతీ భవనాలు వనాలను తలపించేవి. కార్యాలయం చుట్టూ తుప్పలతో శిథిల భవనాల్లో ఉండేవి. గత పాలకులు పంచాయతీ భవన నిర్మాణాలను అసలు పట్టించుకోలేదు. అయితే 2019లో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకొచ్చిన గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా పంచాయతీ భవనాలను నూతనంగా నిర్మించారు. పాత భవనాల స్థానంలో కొత్తవి నిర్మించి 10 మంది ఉద్యోగులతో గ్రామాల నుంచే పాలను శ్రీకారం చుట్టారు. ఒక్కో సచివాలయానికి సుమారు రూ.40 లక్షల నుంచి రూ.44 లక్షల వరకు ఖర్చు చేశారు. పాలకొల్లు నియోజకవర్గంలో యలమంచిలి మండలంలో 21 గ్రామ సచివాలయాలు, పాలకొల్లు మండలంలో 22గ్రామ సచివాలయాలు, పోడూరు మండలంలో 8 గ్రామ సచివాలయాలు నిర్మించారు. పట్టణంలోని 14 వార్డు సచివాలయాలను ఏర్పాటు చేశారు. పాలకొల్లు మండలంలోని 22 గ్రామ సచివాలయాల్లో సచివాలయ భవనాల నిర్మాణం నిమిత్తం రూ.8.80 కోట్లు వ్యయం ఖర్చు చేశారు. అలాగే పోడూరు మండలంలో 8 గ్రామ సచివాలయాల నిర్మాణం రూ.3.20కోట్లు ఖర్చు చేశారు. యలమంచిలి మండలం 21 సచివాలయాల నిర్మాణం నిమిత్తం రూ.8.40 కోట్లు ఖర్చు చేసి అధునాతన సౌకర్యాలు కల్పించి భవనాలు నిర్మించారు.

– పాలకొల్లు అర్బన్



ఆర్యపేటలో నిర్మించిన సచివాలయ భవనం



మేడపాడులో నూతనంగా నిర్మించిన గ్రామసచివాలయ భవనం



దగ్గులూరులో నిర్మించిన సచివాలయ భవనం



వెలివెలలో నిర్మించిన సచివాలయ భవనం



సగంచెరువులో నిర్మించిన గ్రామ సచివాలయం



అరట్లకట్టలో నిర్మించిన గ్రామ సచివాలయ నూతన భవనం

గోపి నామినేషన్‌కు తరలిరావాలి

పాలకొల్లు సెంట్రల్: వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థిగా గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) దాఖలు చేయనున్న నామినేషన్ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొనాలని టీటీడీ బోర్డు సభ్యుడు మేకా శేషుబాబు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరిగోపాలరావు ఆధ్వర్యంలో నియోజకవర్గ పట్టణ, మండలాల ఇన్‌చార్జ్‌లతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా శేషుబాబు మాట్లాడుతూ బుధవారం ఉదయం 10 గంటలకు గుడాల గోపి నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పాలకొల్లు మండలం, పట్టణం, యలమంచిలి మండలం, పోడూరు మండలం గ్రామాల నుండి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున నామినేషన్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. పూలపల్లి మలుపులో ఉన్న అంబేడ్కర్ విగ్రహం వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. స్థానిక గాం. దీబొమ్మల సెంటర్ వరకు బైక్ ర్యాలీ చేరుకున్న అనంతరం అక్కడి నుండి పాదయాత్రగా మునిసిపల్ కార్యాలయానికి చేరుకుంటుందన్నారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ శ్రేణులందరూ ఉదయం 7.30 గంటలకు పూలపల్లి అంబేడ్కర్ విగ్రహం వద్దకు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యడ్ల తాతాజీ, చందక సత్తిబాబు, పెదపాటి పెద్దిరాజు, గుమ్మాపు సూర్యవరప్రసాద్, ఖండవల్లి వాసు, మద్దా చంద్రకళ, బండి రమేష్, రేలంగి నరసింహారావు, వీరా శ్రీనివాసు, చినిమిల్లి గణపతిరావు, బండి రమేష్, జోగాడ ఉమామహేశ్వరరావు, పాలపర్తి కృపానాథ్, మోర్త గిరీష్, కోరాడ శ్రీనివాసరావు, జోగి వెంకటేశ్వరరావు, కోట రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లు వైఎస్సార్ సీపీ నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి), మేకా శేషుబాబు



లంకలకోడేరులో మాట్లాడుతున్న గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి)

లంకలకోడేరులో..

పాలకొల్లు సెంట్రల్: పాలకొల్లు నియోజకవర్గం నుంచి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను వేస్తున్న నామినేషన్ నియోజకవర్గంలో ఉన్న కుటుంబ సభ్యుల అందరిదని నియోజకవర్గ వైఎస్సార్ సిపి అసెంబ్లీ అభ్యర్థి గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి) అన్నారు. మండలంలో లంకలకోడేరు గ్రామంలో వైఎస్సార్ సీపీ మండలస్థాయి నాయకుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గుడాల శ్రీహరిగోపాలరావు మాట్లాడుతూ నామినేషన్ కార్యక్రమంతోనే నియోజకవర్గంలో విజయ చిహ్నం సంకేతాలు చూపించాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు (వాసురాజు), టీటీడీ బోర్డు సభ్యుడు మేకా శేషుబాబు, ఎంటీసీ చైర్మన్ పెంద్ర వీరన్న, యడ్ల తాతాజీ, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిందరాజులు నాయుడు, ఎంపీపీ చిట్టూరి ఏడుకొండలు, మండల అధ్యక్షుడు విప్పర్తి ప్రభాకర్, నాగేశ్వరరావు, సునీల్‌బాబు, గవర సూర్యనారాయణ, , ఏనుగుపల్లి చంద్రశేఖర్, మైలాబత్తుల మైఖేల్‌రాజు, కర్రి జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు పైడావలో శ్రీరంగనాథరాజు ఎన్నికల ప్రచారం

పోడూరు: మండలంలోని గుమ్మలూరు సచివాలయం-2 పరిధిలోని పైడావ గ్రామంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు సోమవారం ఎన్నికల శంఖారావ పాదయాత్ర నిర్వహించనున్నట్లు మండల కన్వీనర్ పిల్లి నాగన్న తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ప్రచార పాదయాత్రలో వైఎస్సార్ సీపీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

ప్రజా పాలనను ఆదరించాలి



ఏడో వార్డులో ప్రచారాన్ని నిర్వహిస్తున్న ప్రసాదరాజు భార్య శారదావాణి, అల్లుడు అనిర్విన్న

నరసాపురం రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా పాలనను ప్రజలు ఆదరించాలని నరసాపురం అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు సతీమణి శారదావాణి, అల్లుడు అనిర్విన్నలు పేర్కొన్నారు. ఆదివారం నరసాపురం పట్టణంలోని 7వ వార్డులో ప్రజా ఆశీర్వాద ఎన్నికల ప్రచారంలో వారు పాల్గొని గడపగడపకు తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ప్రవేశపెట్టి అత్యంత పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.

మహిళా పక్షపాతి సీఎం జగన్

పెనుగొండ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతి అని మాజీ మంత్రి, శ్రీరంగనాథరాజు తనయుడు నరేష్ రాజు అన్నారు. శాంతి నగర్‌లో ఎన్నో ఏళ్లుగా రహదారి లేక ఇబ్బందులు పడుతుండడంతో మండల పరిషత్ నిధుల నుంచి రెండు నెలలు క్రితం రహదారి నిర్మించి సమస్యను పరిష్కరించినందుకు గాను మహిళలు నరేష్ రాజును ఘనంగా సత్కరించారు. మహిళలను ఆర్థికంగా పరిపుష్టి కల్పించి ఉన్నత స్థాయికి తీసుకురావాలని ప్రతీ సంక్షేమ పథక లబ్ధిని మహిళలకు అందేవిధంగా సీఎం జగన్ ఏర్పాటు చేశారన్నారు. మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు సైతం అమలు చేసి చూపించారన్నారు. మహిళా సంక్షేమానికి కృషి చేసిన సీఎం జగన్‌కు, మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు, గూడూరి ఉమాబాలకు అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు(పెద్ద), పంచాయతీ సభ్యులు పూతినీడి శ్రీను, వెలగల శ్రీనివాస రెడ్డి, తిక్కిరెడ్డి పవన్‌కుమార్, కుడిపూడి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు,

భర్తపై భార్య ఫిర్యాదు

భీమవరం: తన భర్త మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నాడంటూ ఓ వివాహిత చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భీమవరం టు టౌన్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ చెప్పారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. వాడపల్లికి చెందిన ఎస్ శేషవేణికి విజయవాడకు చెందిన విజయ పార్థసారథికి కొన్నేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరు కొంత కాలంగా భీమవరం పట్టణంలోని చక్కా వారి వీధిలో నివాసముంటున్నారు. అయితే విజయ పార్థసారథి ఇటీవల తనను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నట్లు శేషవేణి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు.

గ్రామాల్లో ప్రచారోత్సాహం



గుమ్మలూరులో ఎన్నికల శంఖారావ పాదయాత్రలో మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు

గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఉత్సాహంగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. సంక్షేమంతో పాటు అభివృద్ధిని అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరుతున్నారు. ఆదివారం పోడూరు మండలంలో గుమ్మలూరులో మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, పాలకొల్లు మండలం రెల్లిపేటలో గుడాల శ్రీహరి గోపాలరావు, నరసాపురం మండలం తూర్పుతాళ్లు గ్రామంలో చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ప్రచారం నిర్వహించారు.

– సాక్షి నెట్ వర్క్



తూర్పుతాళ్లు గ్రామంలో ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తున్న దృశ్యం



రెల్లిపేటలో మహిళలకు నమస్కరిస్తున్న గుడాల శ్రీహరి గోపాలరావు

మంచి చేసేవారికే ప్రభువు చల్లని దీవెనలు



ప్రార్థనలు చేస్తున్న ఉమాబాల, జాన్సన్

ఉండి: రాజకీయాల్లో నీతి, నిజాయితీలు గతితప్పుతున్న సమయంలో విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచి, తనను నమ్ముకున్న రాష్ట్ర ప్రజలకు అండగా నిలిచిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆ ప్రభువు చల్లగా దీవిస్తాడని వైఎస్సార్ సీపీ నర్సాపురం ఎంపీ అభ్యర్థి ఉమాబాల అన్నారు. పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేడిద జాన్సన్ ఆధ్వర్యంలో ఆదివారం చెరుకువాడ సీటీసీఎన్‌సీ చర్చిలో పాస్టర్ ఎస్ జార్జ్‌ముల్లర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఉమాబాల మాట్లాడారు. రాజకీయాలంటే చాలా ఖరీదైపోయిన సమయంలో సాధారణ మహిళనైన నన్ను పిలిచి ప్రతిష్టాత్మక నర్సాపురం ఎంపీ టిక్కెట్టు ఇచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచిపోతారని అన్నారు. వందలు, వేలాది కోట్లు ఉంటేనే నర్సాపురం ఎంపీ టిక్కెట్టు దక్కుతుందని, కానీ ఓ సాధారణ మహిళనైన తనకు ఎంపీగా పోటీచేసే అవకాశం కల్పించిన వైఎస్ జగన్‌కు జీవితాంతం రుణపడి ఉంటానన్నారు. నావల్ల మీకు మంచి జరిగితేనే ఓటు వేయండి అని అడిగే దమ్మున్న నాయకుడు వైఎస్ జగన్ అని, ప్రజలకు మంచి చేసిన ఆయనకు అందరూ అండగా నిలబడాలని కోరారు. క్రిష్టియన్ మైనార్టీసెల్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్సన్ మాట్లాడుతూ నీచ రాజకీయాలను రాష్ట్రం నుంచి తరిమేయాలంటే ప్రజలంతా నీతి, న్యాయాలను అనుసరించే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు మరోసారి పట్టం కట్టాలని కోరారు.

చెరువులకు జలకళ

యలమంచిలి: మండలంలోని మంచినీటి చెరువులన్నీ పూర్తిగా నిండి కళకళలాడుతున్నాయి. యలమంచిలి మండలంలో మొత్తం 32 గ్రామాలుండగా 16 గ్రామాల్లో మంచినీటి చెరువులు, 16 గ్రామాల్లో బోరుల ద్వారా మంచినీటి సరఫర జరుగుతుంది. ఈ నెల 25 నుంచి కాల్వలు మూసివేస్తున్న నేపథ్యంలో వేసవిలో ప్రజలకు తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చెరువులను పూర్తి స్థాయిలో నింపడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ తరుణంలో ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేస్తూ ఆయిల్ ఇంజిన్లు పెట్టి నీరు తోడుతూ చెరువులను పూర్తి స్థాయిలో నింపుతున్నారు. పెనుమర్రు, కట్టుపాలెం, నేరేడుమిల్లి, శిరగాలపల్లి, మేడపాడు, అడవిపాలెం, కొంతేరు, కాజ పడమర, కాజ తూర్పు, ఊటాడ, కలగంపూడి గ్రామాలలో ఇప్పటికే చెరువులు పూర్తి స్థాయిలో నింపారు. ఆర్యపేట, యలమంచిలి, చించినాడ, ఏనుగువానిలంక, బాడవ గ్రామాలలో 80 శాతం నీటిని నింపారు. మరో రెండు రోజుల్లో చెరువులన్నీ పూర్తి స్థాయిలో నింపుతామని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మర్రిపూడి సురేష్‌బాబు తెలిపారు.



మేడపాడులో పూర్తిగా నిండిన మంచినీటి చెరువు



పెనుమర్రులో మంచినీటి చెరువు



కలగంపూడిలో పూర్తిగా నిండిన మంచినీటి చెరువు



నేరేడుమిల్లిలో నిండుకుండలా మంచినీటి చెరువు